కర్నూలు | నంద్యాల
వార్త
29 ఆగస్టు 2025 శుక్రవారం పేజీలు 4

## మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం : రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 28 ప్రభాతవార్త:** ప్రతిపక్ష పార్టీ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. డీఎస్సీ పోస్టుల భర్తీపై మంత్రి టి.జి భరత్ ఒక ప్రకటన విడుదల చేశారు. పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించామని, ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్య రంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికీ అండగా నిలబడ్డామని పేర్కొన్నారు. అయితే యువత బాగుపడటం ఇష్టంలేని ప్రతిపక్ష నేత మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేయించాడన్నారు. అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందన్నారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14 నెలలుగా సమర్ధవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బడులకు నూతన వెలుగులు తెస్తున్నామన్నారు. 20142019 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్భాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించిందని, 700 కోయభారతి టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశామని, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశామన్నారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా.. తమ కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు.

## లూజుమట్టితో సైడ్ ట్రాక్ నిర్మాణం

: బురదమయం అయిన సైడ్ ట్రాక్

: ప్రమాదాల బారిన పడుతున్న వాహనాదారులు



**రుద్రవరం, ఆగస్టు 28, ప్రభాతవార్త**

మండలంలోని రుద్రవరం=ఎర్రగుడిదిన్నె గ్రామాల ప్రధాన రహదారిలో ఉన్న వాగుపై రూ.1.46కోట్ల నిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతున్నాయి. సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ అంతరాయం లేకుండ వెళ్లేందుకు సైడ్ ట్రాక్ నాణ్యతగా ఏర్పాటుచేస్తారు. అయితే రుద్రవరం=ఎర్రగుడిదిన్నె ప్రధాన రహదారిలో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనుల వద్ద సంబంధిత కాంట్రాక్టర్లు సైడ్ ట్రాక్‌ను లూజు మట్టితో ఏర్పాటుచేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో లూజుమట్టి బురదమయం కావడంతో వాహనదారులు ప్రయాణం చేసే సమయంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్నకంబలూరు నుంచి శిరువెళ్ల వెళ్లే ప్రధాన రహదారి సరిగా లేకపోవడంతో నంద్యాలకు వెళ్లే వాహనదారులు మోటారు సైకిలుపై నుంచి కిందపడి గాయాలబారిన పడుతున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు సైడ్ ట్రాక్‌ను నాణ్యతగా నిర్మించి ప్రయాణికుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ చూడాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.



# సజావుగా.. సర్టిఫికెట్ వెరిఫికేషన్..!

- వెరిఫికేషన్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్
- ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ

**కర్నూలు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమం సజావుగా సాగుతుందని జాయింట్ కలెక్టర్ డా.నవ్య పేర్కొన్నారు. కర్నూలు నగర శివారులోని విద్యాసంస్థల్లో జరుగుతున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. మెగా డీఎస్సి 2025 నిర్వహణలో భాగంగా సర్టిఫికెట్ల ధ్రువీకరణ కేంద్రాలను కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నవ్య సందర్శించారు. విద్యాశాఖ రాష్ట్ర అధికారులు ప్రతాప్ రెడ్డి, అబ్రహం, కర్నూలు జిల్లా విద్యాధికారి ఎస్ శ్యామ్యూల్ పాల్, నంద్యాల జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డిలతో కలిసి రాయలసీమ విశ్వవిద్యాలయంలోని ఆరు కేంద్రాలను, అలాగే వెంకటేశ్వర బీఈడీ కాలేజీ, శ్రీనివాస బీఈడీ కాలేజీ లోని వెరిఫికేషన్ కేంద్రాలను పరిశీలించారు. వెరిఫికేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. సర్టిఫికెట్ల పరిశీలన నిమిత్తం ఏ ఏ ప్రమాణాలు పాటిస్తున్నారన్న విషయాలపై అధికారులతో చర్చించారు. క్యాస్ట్ సర్టిఫికెట్ ధ్రువీకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆన్లైన్ విధానంలో ప్రక్రియ





మరింత వేగవంతం అవ్వాలన్నారు. ఆలస్యమయ్యేందుకు అవకాశం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అనుకున్న సమయంలో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రక్రియ తీసుకున్నదని వివరించారు. సర్టిఫికెట్ ధ్రువీకరణ సందర్భంగా అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా అధిగమించాలనే విషయాలపై విద్యాశాఖ అధికారులు వెరిఫికేషన్ అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియ వేగవంతమయ్యేందుకు ఇంటర్నెట్, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెరిఫికేషన్ బృందాలన్నీ సమిష్టిగా కృషి చేయాలని అనుకున్న సమయానికి పూర్తి చేయాలని తొలిరోజు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని ఎప్పటికప్పుడు సమస్యలను అధిగమించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వీరుతోపాటు జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టండి.

: ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ఆదోని ఆగస్టు 28 ప్రభాతవార్త :** గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. గురువారం ఆదోని పట్టణంలో నిమజ్జనం వెళ్లే ప్రధాన దారి అయినా , తిక్క స్వామికి దర్గా, ఎమ్మిగనూరు సర్కిల్, బీమా సర్కిల్, ఫరిసా మోహల్ల, శ్రీనివాస్ భవన్, గణేష్ సర్కిల్, న్యూ ఫ్లైవర్, వినాయక ఘాట్ ప్రధాన దారులను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... నిమజ్జనం కు ఎటువంటి ఆటంకం లేకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా గణేష్ విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తుతో నిమజ్జన ఏర్పాట్లకు చేయాలని పోలీసులకు ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగలు, కేబుల్ వైర్లు ను అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఊరేగింపు జరిగే వీధుల్లో రోడ్డు కన్స్ట్రక్షన్ సంబంధించిన ఇసుక, కంకర అడ్డు లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పకడ్బందీ నియంత్రణ చేపట్టాలని పోలీసులకు సూచించారు. కెనాల్ దగ్గర గజ ఈతగాలను ఏర్పాటు చేయాలని ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జనం సమయంలో క్రేన్లు గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో ఉంచుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం విజయవంతం చేయాలని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి హేమలత, తాసిల్దార్ రమేష్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిఐఎస్, ఐజిఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి..

: నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ..



**కర్నూలు కార్పొరేషన్ ఆగస్టు 28. ప్రభాతవార్త :** రెవెన్యూ విభాగం సిబ్బందితో సమావేశం. ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్ (ఐజిఆర్ఎస్), జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జిఐఎస్) వివరాల ఆధారంగా ఆస్తి పన్ను మదింపు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సిబ్బందిని ఆదేశించారు. గురువారు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెవెన్యూ విభాగం సిబ్బంది, అడ్మిన్‌లతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని ఆస్తి పన్ను మదింపు ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతను సాధించడానికి ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించాలన్నారు. ఇందుకోసం ఐజిఆర్ఎస్ (ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) ద్వారా రిజిస్ట్రేషన్ల ఆధారంగా ఆస్తి వివరాలను పునః పరిశీలించి, ఆస్తి పన్నును సవరించాలన్నారు. అలాగే జిఐఎస్ (జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) ద్వారా భౌగోళిక సమాచారం, స్థల వివరాలు సమన్వయం చేసి ఆస్తి మదింపులో తప్పులు రాకుండా చూడాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది ఈ పద్ధతులపై పూర్తి అవగాహనతో కర్తవ్యనిష్ఠతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. నగర ఆదాయం పెరగడానికి ప్రతి ఆస్తి సరిగ్గా రికార్డు చేయబడాలని, పన్ను వసూళ్లు సమర్థంగా జరగాలని స్పష్టం చేశారు. నగరంలో సుమారు 8 వేల దరఖాస్తులు ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, గతంలో వేలంపాటకు పెట్టినప్పటికీ ముందుకు రాని దుకాణాల విషయమై చర్యలు తీసుకోవాలని, వాటికి మరమ్మతులు, వసతులు కల్పించి మళ్లీ వేలంపాటకు పిలవాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఓ జునైద్, వాజీద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## రామళ్లకోటలో.. విద్యుత్‌షాక్ తగిలి రైతు మృతి



**వెల్దుర్తి, ఆగస్టు28, ప్రభాతవార్త :** మండలంలోని రామళ్లకోట గ్రామంలో బుధవారం రాత్రి గ్రామానికి చెందిన రైతు కొట్టం రామా నాయుడు(33) విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాడు. కుటుంబసభ్యుల వివరాల మేరకు పొలంలో మోటర్‌ను ఆఫ్ చేసేందుకు వెళ్లిన ఇతనికి ప్రమాదవశాత్తు విదు య్తత్‌షాక్ తగిలి అపస్మారకస్థితిలోకి చేరుకున్నారు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం వెలు ద్ర్తి సిహెచ్‌సికి తీసుకొచ్చారు. వైద్యులు వైద్యపరీక్షలు చేసి ఇక్కడకు రాక ముందే చనిపోయినట్లు కుటుంబసభ్యులకు వివరించారు. ఇతనికి భార్య పద్మావతి ఉరఫ్ మహాలక్ష్మి, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ తెదేపా నాయకులు రామక్రిష్ణఆచారి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సంఘటనపై వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

**- యల్.నగరంలో వివాహిత మహిళ ఆత్మహత్యయత్నం.. కర్నూలుకు తరలింపు...**

మండలంలోని యల్.నగరం గ్రామానికి చెందిన వివాహిత మహిళ సంజమ్మ పేడరంగు త్రాగి గురువారం ఆత మ్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన భర్త మద్దయ్య, కుటుంబసభ్యులు ఈమెను వెల్దుర్తి సిహెచ్‌సికి తీసుకు వచ్చారు. వైద్యులు వైద్యసేవలు అందించి మెరుగైన వైద్యం కోసం ఈమెను 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఎడతెరపిలేకుండా కురుస్తున్న.. వానలు - దెబ్బతింటున్న పంటలు

**- దిగాలుతో అన్నదాత**

**కోడుమూరు, ఆగస్టు 28. ప్రభాతవార్త :** గత నెల తీవ్ర వర్షాభావంతో తల్లడిల్లి పోయిన రైతాంగంకు ఈ నెల మొదటి వారం నుంచి ఎడతెరపల్లేకుండా కురుస్తున్న వానలకు అన్నదాత దిగాలుచెందుతోంది. కోడుమూరు మండలంలో గత ఏడాది కంటే ఈ ఏడాది సాధారణ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఈ ఏడాది సీజన్ ప్రారంభంకు ముందే వానలు అనుకూలించడంతో రైతులంతా ఇబ్బడి ముబ్బడిగా సాగు చేసుకున్నారు. గత ఏడాది పత్తి పంటలను సాగు చేసిన రైతులకు ఆశించిన మేరకు దిగుబడులు సాధించలేకపోవడంతో కాస్తంతా నష్టాల వాతకు గురైన విషయం తెలిసిందే. ఆలోటును ప్రస్తుత ఏడాదిల్లోనైనా పూడ్చుకునేందుకు గంపెడు ఆశలతో విరివిగా పత్తి పంటలను సాగు చేసుకున్నారు. అయితే ప్రస్తుతం జోరుగా కురుస్తున్న వానలకు పత్తి పంటలకు పచ్చదోమ, ఎర్ర ఆకుల వ్యాప్తితో పంటలు పెద్ద ఎత్తున దిబ్బతిన్నాయి. అదే మాదిరిగానే గత మూడేళ్ల నుంచి ఉల్లి పంటలనే సాగు చేసే రైతులు కూడా ఈ ఏడాదైన ఉల్లి పంటకు మంచి డిమాండ్ ఉంటుందనే ఆశతో పోటా పోటీగా సాగు చేసుకున్నారు. మండంలో ఆయా గ్రామాలల్లో దాదాపు వర్షాధారం కింద



ఒక వెయ్యి ఎకరాలను సాగు చేసుకోగా ఒక్క వెంకటగిరి గ్రామంలో మాత్రమే 2వేల ఎకరాల మేరకు సాగు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెలల్లో ఓమోస్తారుగా కురిసిన వానలకు రైతులు భారీ ఖర్చులను భరించి ఉల్లి నాట్లను విత్తుకున్నారు. మరికొంత రైతులు ఒట్టి భూముల్లోనే ఉల్లి నాట్లను విత్తుకున్నారు. అయితే ఇలా ఉల్లి నాట్లను నాటుకున్న రైతులకు ఆ తరువాత వర్షాబావం తల్లెత్తడంతో పంటలంతా వాడు పట్టి పోయ్యాయి. ఇలాంటి పరిస్థితులల్లో ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణతోనేమో .. వానలు మురిపించాయి. ఈ వానలతో వాడు పట్టిన ఉల్లి పంటలకు పది శాతం మేరకు దెబ్బతిన్నాయని అనుకున్న రైతులకు మళ్లీ గత రెండు వారాల నుంచి ఎడతెరపిల్లేకుండా కురుస్తున్న వానలకు ఇటు ఉల్లి పంటలు, అటు పత్తి, కంది, మొక్క జొన్న పంటలు దెబ్బతినే పరిస్థితికి చేరుకోవడంతో వాటిని చూసిన అన్నదాత దిగాలు చెందుతుంది. మొన్నటి వరకు వానల కోసం ఎదురు చూసిన అన్నదాతకు ఇటీవల కురుస్తున్న వానలకు ఇక తమకు భయంల్లేదు అనుకున్న రైతులకు ప్రస్తుతం కురుస్తున్న వరుస వానలకు పంటలకు ఆశిసు_న్న చీడపురుగుల ఉధృత్తితో పాటు, పంటలు కుల్లి పోతున్నాయి. వీటిని కాపుడుకునేందుకు పంటల తెగుళ్ల నివారణకు ప్రతి రోజు ఆయా గ్రామాల రైతులు అధిక వానలకు ఎదుర్కొనేందుకు రసాయనక మందులతో పిచికారి చేయడంతో పాటు, పంటలకు భూమిలో భలం ఇచ్చేందుకు భారీగా ఎరువలను వినియోగిస్తున్నారు. ఇలా రైతులంతా పంటలను కాపాడుకునేందుకు చెస్తున్న ప్రయత్నాలకు కురుస్తున్న వానలు ఇప్పటికైనా నిల్చిపోతే రైతుల ఆశల కాస్తంత నిలుస్తాయనే ధీమాల్లో ఉన్నారు. ఏది ఎమైన ఇప్పటికైనా వరుణదేవుడు శాంతించి అన్నదాత ఆశలను చిగురించేందుకు కరుణ చూపాలని కోరుతున్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలు

**- విద్య, గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళల కృషిచేస్తా : ఎమ్మెల్యే కోట్ల**

**బేతంచెర్ల, ఆగస్టు 28, ప్రభాతవార్త:** గ్రంధాలయాలు యువతలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు విజ్ఞాన బాండాగారాలని విద్యను, గ్రామాల అభివృద్ధి చేయడం కోసం ఎల్లవేళల తాను కృషిచేస్తానని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రంధాలయ భవనాన్ని ఎమ్మెల్యే గురువారం మండల టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంధాలయాలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచడంతో కోసం ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అలాగే పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు ప్రయోజనకరంగా ఉంటాయని వీటిని వినియోగించుకొని యువత విజ్ఞానవంతులుగా మారడం ద్వారా గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా జరిగేందుకు దోహదపడుతుందని అన్నారు. గ్రంధాలయాలను యువత చక్కగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముందుగా టీడీపీ నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం



పలికారు. ఆయనతో పాటు టీడీపీ మండల నాయకులు యల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్న లక్ష్మి, భీమేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు నాగరాజు, శ్రీనివాసయాదవ్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోపిడి ముఠా అరెస్టు..!

**కర్నూలు ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కర్నూలు బెంగళూర్ నేషనల్హైవే 44 పై మరియు జగన్నాత గట్టుపై వెళ్లే ప్రేమికుల దగ్గరకు వెళ్లి వారి ఫోటోలు, వీడియో లు తీసి, వారిని బ్లాకు మెయిల్ చేస్తూ వారి నుండి డబ్బు లేదా విలువయిన వస్తువులు తీసుకొని, ఇవ్వని వారిపై మరణా యుధాలతో చంపుతామని బెదిరించి వారి నుండి, డబ్బు మరియు బంగారు లేదా విలువయిన వస్తువులను బలవంతముగా తీసుకొంటూ, ఎప్పటి లాగే ఈ నెల 19082025 తేదీన మధ్యాహ్నం షుమారు 2 గంటలప్పుడు కేసులో పిర్యాది అయిన అమ్మాయి తనకు తెలిసిన అబ్బాయితో రాయలసీమ యూనివర్సిటీ కు ఆటో లో వెళుతుండగా, అమ్మాయి, అబ్బాయిలు వెళుతున్న ఆటో ఫాలో అయి హాంగ్‌ఔట్ దాటినా తర్వాత ఆ ఆటో ను ఆపి అమ్మాయి, అబ్బాయి ఫోటో తీసి, మీ తల్లిదండ్రులకు పంపుతామని, కత్తి తో బెదిరించి అమ్మాయి నుండి బంగారు గొలుసు, అబ్బాయి నుండి ళ్బి 2000/



నగదు ఫోన్ పే చేయించుకొని, జేబులో ఉన్న ళ్బి 1000/ లాక్కొని తిరిగి రెండు రోజుల తర్వాత అమ్మాయి ఫోన్ కు ఫోన్ చేసి డబ్బు డిమాండ్ చేయగా అమ్మాయి ఇచ్చిన చరవాణి నెంబర్ ఆధారముగా ముద్దాయిలను గుర్తించి ఈ రోజు ఆ ముద్దాయిలను కర్నూలుబెంగళూర్ హైమ్ వే ఉన్న ఖైరా కేఫ్ దగ్గర అరెస్టు చేసి వారి నుండి ళ్బి 1000/ నగదు, బంగారు చైను, ముద్దాయిలు మూడు ఫోన్లు, కారు, స్కూటీ, ఒక కత్తి మరియు 5 లీటర్ల నాటు సారాయి లను స్వాదీన పరచుకోవడమైనది. ఆరెస్టు కాబడినవ్యక్తులు 1) గోర్లగట్ట నాగేంద్రుడు తండ్రి బాలన్న, వయస్సు, 44 సం. ఇంటి నెంబర్ 77 1180, ముజఫర్ నగర్, కల్లూర్ ఏరియా, కర్నూలు 2) కురువ రమేష్ తండ్రి నారాయణ, వయస్సు, 32 సం. రాలు, లక్ష్మి గార్డెన్స్, బుధావర్ పేట, ప్రస్తుతం టి వి 9 కాలనీ, కర్నూలు మరియు 3) దూదేకుల మాలిక్ బాష తండ్రి దూదేకుల పెద్ద మోలాలి, వయస్సు 30 సం. లు, దిన్నెదేవరపాడు గ్రామము, కర్నూలు మండలం అనిచెప్పినారు. పట్టణ శివార్లలో ప్రేమికుల జంటలు గాని, స్త్రీ పురుషులు గాని వెళ్ళడం గాని, ఏకాంతముగా గడపడం గాని చేయవద్దని, అలా వెళ్లి ఇలాంటి వారి చేతులలో తమ జీవితాలను నాశనం చేసుకొవద్దని, యువత ను హెచ్చరించడమైనది. ప్రజలు ఇలాంటి వారి భారిన పడిన యెడల అట్టి సమాచారం ను 112 గానీ, లేదా 9121101062 కు ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వవలసినదిగా కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ వారు కోరడమైనది.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమతంగా ఉండడండి

: విఆర్ఎస్పీ డ్యామ్ గేట్లు ఎత్తడంతో ఉప్పొంగిన భవనాశి వాగు

: వాగులను పరిశీలన చేసిన అర్బన్ సిఐ రాము

**ఆత్మకూరు, ఆగస్టు28, ప్రభాతవార్త:** భారీ వర్షాలతో వాహనదారులు గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమతంగా ఉండాలని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము అన్నారు. గురువారం విఆర్ఎస్పీ డ్యామ్ గేట్లు ఎత్తడంతో భవనాశి వాగు ఉదృత్తంగా ప్రవహిస్తున్న విషయాని దృష్టిలో ఉంచుకోని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు వివరించారు. రాకపోకలకు అంతరాయం లేకుండా ప్రజలను, వాహనదారులను అప్రమత్తం చేశారు. వడ్లరామాపురం చిన్నవాగు, భవనాశి తరహాలోనే ఉదృతంగా ప్రవహిసు_ందని తెలిపారు. వర్షాలను దృష్టిలో ఉంచుకోని ప్రజలు రాత్రివేళ సమయంలో వాహనాలపై వెళ్లకూడని సూచించారు. ఉదృత్తంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలను దృష్టిలో ఉంచుకోని ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.



# తేలుకాటుతో యువతి మృతి..

– డాక్టర్ల నిర్లక్ష్యం సకాలంతో వైద్యం అందక మృత్యువాత.. – డాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు..




**సజ్జలగుడ్డం(కోసిగి), ఆగస్టు 28, ప్రభాతవార్త :** యువతికి పొలంలో తేలుకాటు వేయడంతో వెంటనే కోసిగి పిహెచ్‌సికి వచ్చారు..వైద్యులు తూతూ మంత్రంగా వైద్యం చేసి పంపించారు.. మరి రెండు రోజులకు ఈ తేలు బాధ ఎక్కువైంది..తిరిగి కోసిగి ప్రాథమిక వైద్య కేంద్రానికి వచ్చారు..పరీక్షలను నిర్వహించకుండానే అదోనికి వెళ్లండని చెప్పడంతో తేలు కాటుకు మందు ఇవ్వకుండానే అదోనికి వెళ్లమని చెప్పడం సరికాదన్నారు.. అయితే అప్పటికే పరిస్థితి విషమించింది.. దీంతో వెంటనే యువతి తల్లిదండ్రులు అంబులెన్సులో వెళ్లేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందిన సంఘటన కోసిగి మండలం సజ్జలగుడ్డం గ్రామంలో చోటు చేసుకుంది.. సజ్జలగుడ్డం గ్రామానికి చెందిన కురువ వీరనాగప్ప, పార్వతీ అనే దంపతులు తమకు ఉన్న కాస్తా పొలంలో పంటలు వేసుకుని పొలం పనులు చేసుకుంటున్నారు.. కాగా వీరి పెద్ద కుమార్తె కురువ మల్లేశ్వరీ(18) అనే యువతి మంగళవారం వారితో పాటు పొలం పనులకు వెళ్లింది.. కాగా అక్కడ పొలంలో పనులు చేసుకుంటున్న నేపథ్యంలో మల్లేశ్వరికి తేలుకాటు వేసింది..తనను ఏదో కుట్టిందని యువతి మల్లేశ్వరీ తల్లిదండ్రులకు చెప్పడంతో అక్కడే ఉన్న కాలువలోని నీరు తాగించారు.. నొప్పి ఇంకా ఎక్కువ కావడంతో వెంటనే కోసిగి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు.. ఈ సమయంలో వైద్యశాలలో ఒక్కరు కూడా లేకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు.. తిరిగి బుధవారం పరిస్థితి విషమించడంతో వారు మళ్లీ కోసిగి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చారు.. కానీ వైద్యులు పరీక్షలను నిర్వహించకుండానే అదోనికి వెళ్లాలని చెప్పడంతో తల్లిదండ్రులు తీవ్రంగా మండిపడ్డారు.. కనీసం పరీక్షలైన నిర్వహింకుండానే వెళ్లమంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేసారు. అంబులెన్సులోకి ఎక్కించలోపే యువతి మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో





తల్లిదండ్రులు బంధువులు నిరసన తెలుపుతూ కోసిగి వైద్యశాల ముందు ఆందోళన చేపట్టారు.. తేలుకాటుకు కనీస మందు కూడా వేయని వైద్యశాల ఎందుకు అంటూ నిలదీసారు.. డాక్టర్లు సకాలంలో స్పందించి వైద్యం చేసి ఉంటే తమ కుమార్తె బతికేదేమోనని బాధ వ్యక్తం చేసారు..విషయం తెలుసుకున్న పోలీసులు వైద్యశాలకు వచ్చి జరిగిన సంఘటనపై విచారణ చేసారు..తమకు న్యాయం జరిగాలని వెంటనే డాక్టర్లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.. అనంతరం పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది.. కాగా డాక్టర్లు ప్రభుత్వ వైద్యశాలలో ఉండడం లేదని, కనీసం వైద్యం చేసేందుకు కూడా వైద్యశాలలో ఎవ్వరు లేక పోవడంతో పాటు డాక్టరు కాలయాపన చేసినందుకే తమ కూతురు మృతి చెందిందని తల్లిదండ్రులు ఆరోపించారు.. ఏది ఏమైనా కోసిగిలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం అంతంత మాత్రమే అందుతుందనుటకు ఇదే సాదృశ్యం..ఇప్పటికైన ఉన్నతాధికారులు కోసిగి వైద్యశాలకు మంచి డాక్టర్లను వేసి సకాలంలో ప్రజలకు వైద్యం అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు..

## రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి



**హొళగుంద, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యం.డి. హళ్లి గ్రామంలో సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో గోపి చారిటబుల్ బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు. సర్పంచ్ సుధాకర్ జనసేవ సామాజిక సేవ సంస్థ కార్యదర్శి వీరుపాక్షి స్వామి వారు మాట్లాడుతూ రక్తం దానం చేసి ప్రాణాలు కాపాడాలని అలాగే అన్ని దానాల్లోకెళ్ళ రక్త దానం గొప్పదని సర్పంచ్ సుధాకర్ తెలిపారు. రక్తం ప్రతి మూడు నెలలకోసారి ఇవ్వొచ్చని, అందరూ అవగాహనా చేసుకోవాలని తెలిపారు, ప్రతి గ్రామంలో కూడా క్యాంప్ లు పెట్టి గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. మల్లి, సుభాన్ హెబ్బటం పీరా, లింగంపల్లి సిద్ధ, వెంకటేష్ యం.డి. హళ్లి మంజు, ఇంగలదాహల్ మస్తాన్, పెద్ద గోనేహల్ మహేష్, టీడీపీ నాయకులు సుధాకర్, వీరనగప్ప, హనుమంతు, లక్ష్మన్న, చంద్ర, ఖాదర్ బాషా, శరణ,శీనా, చిన్న స్వామి పాల్గొన్నారు

## నిబంధనలు మేరకు ఎరువులు అమ్మకాలు జరుపుకోవాలి



**ఎమ్మిగనూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ఎరువుల దుకాణాల యజమానులు బయో స్టిములెంట్స్ "వీ" ఫామ్ ఇంక్లూడ్ చేసుకున్న తర్వాతనే విక్రయాలు జరుపుకోవాలి లేని పక్షంలో రైతులకు విక్రయించకూడదని వ్యవసాయ అధికారులు తెలిపారు. మండల పరిధిలోని ఏనుగుబాల. దైవందిన్నే గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ సలహాలు సూచనలు ఏడి మహమ్మద్ ఖాద్రి. ఏఓ మదిరేపల్లి శివశంకర్ లు పాల్గొని రైతులకు వ్యవసాయ సలహాలు మరియు సూచనలు అందజేశారు. ప్రతి ఒక్కరూ పంట నమోదు చేసుకోవాలి, పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం నుంచి ఇన్సూరెన్స్ , పంట నష్ట పరిహారం కానీ ఎరువులు కానీ యూరియా కానీ ఇతరత్రా పథకాలు అయితే వర్తిస్తాయి పంట నమోదు చేసుకోకపోతే ఏమి వర్తించవు. మరియు ప్రభుత్వం నుండి డ్రోన్స్ ద్వారా స్ప్రే మందులు గురించి రైతులకు వివరించారు. అందులో భాగంగా 8 లక్షల వరకు సబ్సిడీ అందజేస్తారని విషయాన్ని రైతులు తెలియజేశారు. శ్రీ హనుమాన్ ట్రేడర్స్ నందు తనిఖీలో లో భాగంగా బయో స్టిములెంట్స్ గుర్తించడం జరిగింది, జీ1, జీ 2 మరియు "వీ" ఫారం ఇంక్లూడ్ చేయకుండా బిజినెస్ చేస్తున్నారని దాదాపుగా రూ 406158/ అమ్మకాల నిలుపుదల చేయడం చేశారు. ఏఈఓ నరసింహుడు రసూల్, వినోద్లు పాల్గొన్నారు.

## నేడు వినాయక నిమర్జనం

: భారీ పోలీసు బందోబస్తు మధ్యలో వినాయక విగ్రహాల ఊరేగింపు : ఆత్మకూరు పట్టణంలో 49, గ్రామాలలో 39 వినాయక విగ్రహాలు : ప్రశాంతమైన వాతవరణంలో నిమర్జనం చేసుకోండి : నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ : పర్యవేక్షణలో పోలీసుల కట్టుదిట్టమైన భద్రత : ట్రాఫిక్ నియంత్రణపై జాతీయ రహదారి వైపు శ్రీశైలం వాహనాలు మళ్లింపు : ఆత్మకూరు అర్బన్ సిఐ రాము



**ఆత్మకూరు, ఆగష్టు28, ప్రభాతవార్త :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని నేడు నిమర్జనానికి తరలి వెళ్తున్న వినాయక విగ్రహాల ఊరేగింపులో భారీ పోలీస్ బందోబస్తు మధ్యలో కొనసాగుతుందని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో నిమర్జన వేడుకలు కొనసాగుతాయని వివరించారు. గ్రామీణ, పట్టణ కేంద్రంలో వినాయక మండపాల నుంచి కమిటి సభ్యులు నిమర్జనానికి ఉదయం 10గంటలకు బయలు దేరే విదంగా చొరవ తీసుకోవాలని వివరించారు. పట్టణంలో మొత్తం 49 వినాయక విగ్రహాలు, గ్రామాలలో 39 విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వివరించారు. సంప్రదాయంగా జరుగుతున్న పండుగలను అన్ని కులమతాల ప్రజలు గణనాదుడి ఊరేగింపులో శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా నిమర్జన వేడుకలను ప్రశాంతంగా కొనసాగించుకోవాలన్నారు. సీరియల్ నెంబర్ల ప్రకారంగా విగ్రహాలు అనుకున్న సమయానికి కన్న ముందుగానే అక్కడికి రావాలని వివరించారు. శ్రీశైలం వెళ్లే వాహనాలను ఆర్‌టిసి బస్సులను నిమర్జనం సందర్బంగా జాతీయ రహదారిపై వెళ్లే విదంగా ట్రాఫిక్ దారి మళ్లించడం జరిగిందని తెలిపారు. వినాయక నిమర్జనం వేడుకల్లో పిల్లలు, పెద్దలు మహిళలు యువతతో పాటు ప్రజలు శాంతి యుతంగా నిమర్జన వేడుకలను కొనసాగించే విదంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఎలాంటి ఘర్షణ వాతవరణంకు తావులేకుండా అన్ని కులమతాల సోదరులు అన్నదమ్ముల కలసి మెలసి ఉత్సవాలను నిమర్జనానికి వెళ్లాలని వివరించారు. అమ్మవారి శాల నుంచి మొదటి విగ్రహం ప్రారంభం కానుందని తెలిపారు.అన్ని విగ్రహాలతో పాటు వరస క్రమంలో రాజవీది, గాందీపార్కు, కప్పలకుంట, గౌడ్‌సెంటర్, ఆర్‌టిసి బస్టాండ్, ఇందిరానగర్, కరివేన, ఎర్రగూడురు తెలుగు గంగా కాల్వ వరకు నిమర్జనానికి అన్ని ఏర్పాట్లు సిద్దం చేయడం జరిగిందన్నారు. ప్రతి వినాయక మండపం దగ్గర ఒక్కొ కానిస్టేబుల్ చొప్పున విధులు నిర్వహిస్తారని వివరించారు. ప్రజలు వినాయక చవితి కమిటి బృందాలు కలసి కట్టుగా నిమర్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలియజేశారు.

## గూడూరులో ఘనంగా శ్రీ వినాయక చవితి ఉత్సవాలు



**గూడూరు,ఆగష్టు 28, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో శ్రీ వినాయక చవితి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. పట్టణంలో పలు చోట్ల కొలువుదీరిన గణనాధుల మండపాల దగ్గర పండుగ ఉత్సవాలు ఎంతో కొలాహలంగా సాగుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలంతా ఈ వేడుకల్లో పాల్గొని గణనాధులను దర్శించుకుంటున్నారు. పట్టణంలో కుర్ని సంఘం వారు నిర్వహించిన శ్రీ వినాయక మండపం దగ్గరకు గూడూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పి.ఎన్ అస్లాం వచ్చి ఉత్సవాలను తిలకించారు. సంప్రదాయ బద్దంగా జరుపుకునే అన్ని పండగలను ఐక్యమత్యంగా కలిసికుట్టుగా చేసుకోవాలన్నారు. ఈ సందర్బంగా అక్కడి భక్త మండలి వారు అస్లాంకు శాలువ కప్పి సత్కరించారు. ఈ ఉత్సవాల్లో నగర పంచాయతీ 2వ వైస్ చైర్మన్ లక్ష్మన్న,కౌన్సిలర్లు ఖలీల్,వైసీపీ నాయకులు పత్తిరంగడు,కొండగేరి గిడ్డయ్య,చికెన్ వలీ,బోజుగు సుధాకర్,కుర్ని సంఘం నాయకులు చంద్రశేఖర్, జి.నాగభూషణం, శంకరప్ప, రామక్రిష్ణ, బాలస్వామి, చిన్న నాగరాజు, క్రిష్ణమూర్తి, సూరి తదితరులు పాల్గొన్నారు.

**గూడూరులో .. నిమజ్జనం :** గూడూరు పట్టణంలో మూడు రోజుల పాటు సాగించే శ్రీ వినాయక ఉత్సవ కార్యక్రమాలను శుక్రవారంతో ముగుస్తాయి. ముగింపు రోజున ఇక్కడ కొలువుదీరిన శ్రీ గణనాధులను వైభవంగా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించేందుకు సర్వం చేసుకుంటున్నారు.

## హెచ్ఐవీ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**గడివేముల, ఆగస్టు28, ప్రభాతవార్త;** హెచ్ఐవీ/ఎయిడ్స్, సుఖ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్ఎం శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య అన్నారు. గురువారం మండలకేంద్రమైన గడివేములలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవీ/ఎయిడ్స్, సుఖ వ్యాధుల పట్ల, డ్రగ్ డీ-ఆడిక్షన్‌లపై అవగాహన కల్పించారు.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హెచ్ఐవీ వ్యాధి పట్ల యువతకు అవగాహన ఉండాలన్నారు. హెచ్ఐవీకి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, హెచ్ఐవీ ఉన్న గర్భిణీ నుంచి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవీతో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తం ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్ఐవీ పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. హెచ్ఐవీ బారిన పడొద్దని సూచించారు. హెచ్ఐవీ పట్ల విద్యార్థులు అందరికీ అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. లింక్ వర్కర్ వెంకటసుబ్బయ్య, టీచర్స్ పి.టి.భుజంగరావు నాగయ్య, విజయలక్ష్మి, నాగలక్ష్మమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో అల్లర్లు సృష్టిస్తే చర్యలు

– ఎస్ఐ మారుతి



**హోలహర్వి, ఆగస్టు28, ప్రభాతవార్త;** వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని హోలహర్వి ఎస్ఐ మారుతి హెచ్చరించారు. గురువారం ఆయన మండలంలోని బాపురం, గూళ్యం, చింతకుంట గ్రామాల్లో పర్యటించారు. వినాయక నిమజ్జనం కార్యక్రమంపై గ్రామస్తులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంలో నిబంధనలు పాటించాలని సూచించారు. సాయంత్రం ఆరు గంటల్లోపు నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. వినాయక విగ్రహం ఊరేగింపు కార్యక్రమంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే బాపురం, చింతకుంట ఎల్ఎల్‌సీ కాలువ దగ్గర నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించారు.

## ఎరువుల దుఖాణాలలో తనిఖీలు

**ఆళ్లగడ్డ, ఆగష్టు 28, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలో పలు ఎరువుల దుకాణాలను గురువారం మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి ఏడీఏ విజయ్‌కుమార్ మండల వ్యవసాయ అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి, పట్టణ ఎస్ఐ నగీనా తనికీలు నిర్వహించారు. దుకాణాల గోడౌన్‌లలో యూరియా నిల్వలను తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. ఈసందర భ్ంగా వారు మాట్లాడుతూ రైతులకు యూరియాను సకాలంలో నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. స్టాక్ నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి !



**పెద్దకడబూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త :** పెద్దకడబూరు మండలంలో వినాయక చవితి సందర్భంగా బుధవారం ఆయా గ్రామాల్లో కొలువైన గణేష్ నిమజ్జనం వేడుకలు ఈనెల 29న శుక్రవారం నేడు ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై నిరంజన్ రెడ్డి ప్రజలను కోరారు గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరు సమీపంలో ఉన్న ఎల్ ఎల్ సి కాలువ దగ్గర నిమజ్జన వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులకు నిమజ్జన వేడుకల పై పలు సూచనలు చేశారు ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా నిమజ్జనం వేడుకలను ముగించాలని కోరారు నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అల్లర్లకు పాల్పడినా అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు నిమజ్జనం వేడుకల సందర్భంగా అన్ని గ్రామాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు

## విద్యుత్ అమరవీరుల పోరాటాలు వృథా కానివ్వం




**ఆలూరు, ఆగస్టు28, ప్రభాతవార్త;** వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువరం విద్యుత్ అమరవీరుల జ్ఞాపకాల ప్రతిజ్ఞ దినంగా సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ఆలూరు పట్టణంలోని గెస్ట్‌హౌస్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్‌లో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజల తరపున పోరాడుతామని, ప్రజలపై విద్యుత్ భారాలు వేస్తే ఉద్యమిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు కె.పి.నారాయణస్వామి, సీపీఐ జిల్లా నాయకులు భూపేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను కదిలించిన ఉద్యమానికి ఆగస్టు 28కి పాతికేళ్లు పూర్తి అయ్యిందన్నారు. ఆనాడు విద్యుత్ ఉద్యమకారులపై తూటాలతో విరుచుకుపడి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి కాల్పులకు గురై అమరులయ్యారన్నారు. సంస్కరణ మోజులో రాష్ట్రాన్ని ప్రమాదకరమైన ప్రయోగశాలగా మార్చిన పాలకులకు ఒక అడుగు వెనక్కు వేయించి చరిత్ర వామపక్షాలకు ఉందన్నారు. అమరవీరుల జీవితం ఆదర్శంగా ఉందని, అదే స్ఫూర్తితో ప్రస్తుతం విద్యుత్ సంస్కరణలు ప్రజలపై భారాలు ప్రభుత్వం ప్రమాదకర విధానాలపై పోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వంపై ప్రజలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. సీపీఎం మండల నాయకులు మైన, విఠల్, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాసులు, సద్దాం, ఈరన్న, సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, రంగన్న, బాషా పాల్గొన్నారు.

## పట్టణ ప్రణాళిక సమస్యలపై ఓపెన్ ఫోరం..

: నగరపాలక సంస్థ కుషనర్ పి. విశ్వనాథ్..



**కర్నూలు కార్పొరేషన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** పౌరుల సమస్యలకు సత్వరమే పరిష్కారం.కర్నూలు నగరంలో పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎస్బిఐ ఉద్యోగుల కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్, నిర్మాణ అనుమతులు వంటి సేవలలో తలెత్తుతున్న ఇబ్బందులపై పౌరులు తమ సమస్యలను నేరుగా చెప్పవచ్చన్నారు.పౌరుల ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశిస్తామని కమిషనర్ తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకత పెంచడమే కాకుండా వేగవంతమైన సేవలందించేందుకు తోడ్పడతా యని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలించాంటు అన్నదాన కార్యక్రమం



**గోనెగండ్ల, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామంలో వినాయక చవితి సందర్భంగా వరసిద్ది వినాయకుడిని ప్రతిష్టించి కురువ సంఘం, తెలుగుయువత నాయకుల ఆధ్వర్యంలో కురువ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రాన్ని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు సుభిక్షంగా పాలించాలి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటు రామకృష్ణ గాజులదిన్నె మత్స్యుసహాకార సంఘం అధ్యక్షుడు రంగస్వామి, ప్రత్యేక పూజలు విఘేశ్వర సహస్రనామార్చన నిర్వహించారు.అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.రాత్రి భజన కార్యక్రమం చేపట్టారు.

## విద్యుత్ అమరవీరులకు నివాళ్లు అర్పించిన వామపక్షాలు



**బేతంచెర్ల, ఆగష్టు 28, ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ భారాలను తగ్గించాలని ఉద్యమిస్తు 2000 సంవత్సరంలో అమరులైన విద్యుత్ అమరవీరులు విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి తదితరుల చిత్రపటానికి సిపిఐ, సిపిఎం నాయకులు గురువారం వారి వారి కార్యాలయాల్లో పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వామపక్షాల నాయకులు మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ భారాలు అధికంగా మారాయని వాటిని తగ్గించేందుకు ఉద్యమిస్తున్న నాయకులను నాడు ప్రభుత్వం పొట్టపెట్టుకుందన్నారు. నేడు స్మార్ట్ మీటర్ల పేరతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపేందుకు కూటమి ప్రభుత్వం యత్నిస్తుందని దీనిని అడ్డుకునేందుకు ఉద్యమిస్తామని ఇరుపార్టీలు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అయా కార్యక్రమాల్లో వామపక్షాల నాయకులు భార్గవ్, యల్లయ్య, ఖాజా వుశేన్, దస్తగిరి, నాగరాజు విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఉదయ్, ప్రదీప్, మధుశేఖర్, భాస్కర్, మహిళా నాయకురాలు శోభారాణి, తిరుమలేష్ పాల్గొన్నారు.

## వీధి వీధిన కొలువుదీరిన గణపయ్యలు



**పత్తికొండ, ఆగష్టు 28, ప్రభాతవార్త:** పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో వినాయకులు వీధివీదిన కొలువుదీరి భక్తులచే పూజలు అందుకున్నారు. గురువారం విగ్రహాల మండపాల వద్ద ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, సిపిఐ రాష్ట్ర నాయకులు రామ చంద్రయ్య, గిడ్డయ్య, మాజీ కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ ఎస్.రామచంద్రారెడ్డి, నాగరత్నమ్మ, ఎంపిపి నరాయణదాసు, సర్పంచ్ కోమ్ము దీపిక,వివిధ ప్రజా సంఘాల నాయకులు స్వామివార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ప్రజలకు అందరు కలిసి వినాయక చతుర్ధశి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. అనంతరం కమిటీ నిర్వాహకులు, ట్రిబుల్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కడపలో జరుగు ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల



**కర్నూలు, ఆగష్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ 3 వ రాష్ట్ర మహాసభలు ఈనెల 30, 31వ తేదీలలో కడపలో జరుగుతున్న సందర్భంగా నేడు కర్నూలు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప,ఆశ వర్కర్స్ యూనియన్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఎస్. రమజాబి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్ ఉప ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు ఏఐటియుసి నాయకురాలు రేణుక మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందుతున్నాయని వారు విమర్శించారు. ఒక మహిళ గర్భం దాల్చిన మొదలుకొని కాన్పు అయ్యేంతవరకు అనేక సేవలు, కుష్టు రోగులకు క్షయ వాది కలిగిన వారికి మాత్రలు పంపిణీ చేస్తే ప్రభుత్వ అన్ని సంక్షేమ పథకాలలో సేవలందిస్తున్నటువంటి ఆశ వర్కర్లకు రోజుకు 8 నుండి 10 గంటలు పని చేపిస్తూ పనిభారం ఎక్కువ జీతాలు తక్కువ, గౌరవేతనం పేరుతో కేవలం 10,500తో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని విమర్శించారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 24, 25 తీర్మానం ప్రకారం ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆశ వర్కర్లకు కనీస వేతనం 26000 నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఆశలను సెకండ్ ఏఎన్ఎమ్స్ గా గుర్తించాల నే ప్రధాన డిమాండ్లతో ఈ నెల 30 31వ తేదీలలో కడపలో జరుగు 3వ రాష్ట్ర మహాసభల్లో చర్చ జరుగుతుందని ఈ మహాసభలో విజయవంతం విజయవంతం చేయడానికి కర్నూలు జిల్లాలోని ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు..

: నిమజ్జనాలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు పూర్తి కావాలి
: చిప్పగిరి ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు



**చిప్పగిరి, ఆగస్టు, 28, ప్రభాతవార్త:** నేడు జరిగే వినాయక చవితి నిమజ్జనాలను ఉదయం 10 గంటల నుండి ప్రారంభించి సాయంత్రం 6 గంటల లోపల పూర్తి చేయాలని చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి బోగలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణం ముందు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనాలు ఐకమత్యంతో జరుపుకోవాలని పేర్కొన్నారు. రంగులు వేసుకొని సరిపడని వాళ్లపై గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జనాల ముందు డీజే లను ఉంచరాదని వాటికి పర్మిషన్ లేదన్నారు. సాంప్రదాయ పద్ధతిగా తప్పెట్లు దప్పులతో ఊరేగించాలన్నారు. ఊరేగింపులో చిన్న పిల్లలు పాల్గొనరాదని తెలియజేశారు. గుంతల దగ్గర బావుల దగ్గర కాల్వల దగ్గర, చిన్నపిల్లలు కనపడకుండా వారి తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేడు చిప్పగిరి మండలంలో వినాయక చవితి నిమజ్జనాల్లో అల్లర్లకు పాల్పడితే పోలీస్ చర్యలు తప్పమన్నారు. ప్రతి ఒక్కరు సహకరించి సజావుగా నిమజ్జనాలు సాయంత్రం లోపల పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

– జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి



**దేవనకొండ, ఆగస్టు28, ప్రభాతవార్త;** పంచాయతీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని పాలకుర్తి గ్రామాన్ని ఆయన సందర్శించారు. ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం దేవనకొండలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో జీఎస్‌డబ్ల్యూఎస్ నివేదికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ మాట్లాడుతూ అన్ని సర్వేలను వేగవంతం చేయాలన్నారు. మండలానికి ఆర్‌జీఎస్ఏ గ్రాంట్ కింద ఐదు పంచాయతీ భవనాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. భవనం అంచనా వ్యయం రూ.32 లక్షలు అని తెలిపారు. కురుస్తున్న వర్షాల కారణంగా పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు లో వెండి వినాయకుడు



**ఎమ్మిగనూరు రూరల్, ఆగష్టు 28, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండలం, గ్రామాలలో, పట్టణ ప్రజలు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం పట్టణంలోని ఆయా వార్డుల్లో ప్రతిష్ఠించిన విగ్రహాల ను తేరు బజార్, బొడ్రాయి, మార్కెట్ యార్డ్, సోమప్ప నగర్, శివ సర్కిల్, కొండవీటి ప్రాంతం, మహబూబ్ నగర్ కాలనీ, గంగన్న మసీద్, ఎన్టీఆర్ కాలనీ, శివన్న నగర్, గంగమ్మ బావి, లక్ష్మి పేట,సంజీవనగర్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలు కోరుకున్నారు. మండలంలోని గ్రామాలలో ప్రజలు సుఖ సంతోశాలతో భక్తి శ్రద్ధలతో పూజలు, నైవేద్యాలు సమర్పించారు.పట్టణములోని ప్రత్యేకంగా, కొండవీటి ప్రాంతములో మట్టి వినాయకుడు పర్యావరణ పరిరక్షణ ఒక ప్రత్యకత గా దీని చూడటానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి పూజలు చేశారు.అలాగే శక్తి వినాయక మండలి గౌరవ అధ్యక్షులు వై రుద్రగౌడ్ ఆధ్వర్యంలో కోర్ట్ రోడ్ లో వెండి వినాయకుడు దాదాపు54 కేజీ ల వెండి బిళ్ళలు తో దీని ఖర్చు 64 లక్షల అనితెలిపారు.ప్రజలు భక్తి శ్రదలతో పూజలు నైవేద్యం సమర్పించి భక్తి శ్రద్ధలతో ఆయువు, ఆరోగ్యం, సుఖ సంతోషం తో ఉండాలిని ఆదేవుని కోరుకుంటూనాము అని తెలియజేశారు.ప్రతి యేటా ఒక ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని వాళ్ళు తెలియచేశారు.

## విద్యుత్ అమరవీరుల దినోత్సవం విజయవంతం



**నందికొట్కూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త :** కూటిమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ మరో ఉద్యం చేపడుతామని వామపక్ష నాయకులు తెలిపారు. గురువారం విద్యుత్ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల 25వ వర్ధంతి సంధర్బంగా పటేల్ సెంటర్‌లో వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ,సిపిఐ న్యూడెమోక్రసీ నాయకులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం వామపక్ష నాయకులు మాట్లాడుతు ఉమ్మడి రాష్ట్రం 2000 సంవత్సరంలో ఆగష్టు 28న 9 వామపక్షా పార్టీల ఆధ్వర్యంలో టిడిపి ప్రభుత్వం ప్రంచ బ్యాంకు షరతులకు తలొగ్గి ప్రజలపై భారాలు మోపడంతో ఛలో హైదరాబాద్ చేపట్టడంతో టిడిపి ప్రభుత్వం అతికిరాతంగా ప్రజలపై పోలీసు కాల్పులు జరపడంతో ముగ్గురు బలి అయ్యారని ఆనాటి నుండి నేటి వరకు పాలక ప్రభుత్వాలు ఇధ్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. వైసిపి ప్రభుత్వ విధ్యుత్ చార్జీలు పెంచితే టిడిపి విధ్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా భాధుడే భాదుడు అనే కార్యక్రమం చేపట్టి మా ప్రభుత్వం వస్తే చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అదే విధానాలను కొనసాగిస్తూట్రూఆప్ చార్జీల పేరుతో సర్దుబాటు పేరుతో ప్రజలపై భారీగా భారాలు వేస్తుందన్నారు. వామపక్షాల పార్టీలు సంయుక్తంగా చేపట్టిన విద్యుత్ అమరవీరుల దినోత్సవం విజయవంతమైంది. సిపిఎం నాయకులు ఎం.నాగేశ్వరావు, పక్కీర్‌సాహెబ్, గోపాలకృష్ణ, సిపిఐ నాయకులు ఇ.రఘురాంమూర్తి, ఎం.శ్రీనువాసులు, సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు వై.నరసింహులు పాల్గొన్నారు.

## జిల్లాలో దోమలు నివారణ కోసం 90వేల గంబూజియా చేపలను వదిలిన మలేరియాశాఖ అధికారులు



**గోనెగండ్ల, ఆగస్టు, 28, ప్రభాతవార్త :** జిల్లాలో దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అందులో బాగంగా జిల్లాలో ఉన్న దిగుడు బావులలో దోమలు పెరగకుండా ఉండేందుకు గాను 90వేల గంబూజియా చేపలను వదులు తున్నట్లు జిల్లా మలేరియా అధికారి నూకరాజు తెలిపారు. గురువారం కర్నూలు రూరల్ గ్రామాలు,కోడుమూరు, రూరల్, గోనెగండ్లలోని కొన్ని గ్రామాలలో గంబూజియా చేపలను బావులలో వదులుతున్నట్లు ఆయన తెలిపారు. గోనెగండ్ల మండలంలోని గోనెగండ్ల, వేముగోడు, పుట్టపాశం, హెచ్ కైరవాడి, పెద్దమరివీడు, కులుమాల, చిన్నమరివీడు గ్రామాలలోని బావులలోని గంబూజియా చేపలను వదిలినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బావులలో వదిలిన గంబూజియా చేపలు బావులలో ఉన్న దోమలు గుడ్లును తింటుందని దీంతో దోమలు ఎదుగుదల ఆగిపోతుందని తెలిపారు.ఈ చేప మూడు నుంచి ఐదు నెలల పాటు జీవించి ఉంటుందన్నారు.ఇంటి పరిసరాలలోని కుంటలు,బావులలో దోమలు పెరగకుండా చూసుకోవాలని కోరారు.ఇండ్లలో నీటి నిలువను ఎక్కువ రోజులు ఉంచకోకుండా చూడాలని కోరారు.దోమల కాటు వల్ల మలేరియా, డెంగ్యూ,తదితదర వ్యాధులు వస్తాయని తెలిపారు.కావున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పీహెచ్‌సీ సూపర్ వైజర్ హనుమంతు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# గంగా సుతయ.. గణాధీశాయ..!

- వక్రతుండాయ..నమోస్తుతే..
- దండాలయ్యా..ఉండ్రాలయ్యా..
- ఘనంగా వినాయక విగ్రహాల ప్రతిష్టాపనలు..

**కోసిగి, ఆగస్టు 28, ప్రభాతవార్త :**

"గంగా సుతుడు..దేవ దేవతలకు ఆరాధ్యుడు గణాధీశ్వరుడు వినాయకుడు..ఏ కార్యం ప్రారంభించినా తొలి పూజ గణనాధునికే. ఆయన అనుగ్రహం పొందితే ఆ కార్యం జయమవుతుంది. సాక్షాత్తు విధాత సైతం సృష్టి ప్రారంభానికి ముందు గణపతిని పూజించినట్లు 'రుగ్వేదం' చెబుతోంది. అలాంటివినాయకుడి జన్మదినం 'భాద్రపద శుద్ద చవితి' రోజున జరుపుకునే వినాయక చవితి పండుగను బుధవారం జిల్లా లొ సంబరంగా జరుపుకున్నారు.ప్రతి వీధిలో వివిధ రూపాల్లోని భారీ విఘ్నేశ్వరుడి ప్రతిమలను ప్రతిష్టించి పూజలు చేసారు. కనులు మిరిమిట్లు గొలిపే రీతిలో తాత్కాలిక మండపాలు ఏర్పాటు చేసారు. దేదీప్యమానంగా విద్యుత్ కాంతులతో గణపతి మండపాలును అలంకరించారు. జై బోలో గణపతి మహారాజుకు జై గణపతి బప్ప మోరియా అంటూ భక్తులు భక్తావేశాలతో వినాయకుడిని ప్రార్థించారు"..

గ్రామ గ్రామాన ఆధ్యాత్మిక శోభ..పార్వతీనందనుడి రాకతో పులకించిన భక్త జనం..ఆది పూజల దేవుడు..ఆ బాల గోపాలానికి ఆరాధ్యుడై,భక్త జనకోటి చే కీర్తింపబడుతూ గణనాధుడు వాడవాడలా కొలువుదీరి విశేష పూజలు అందుకుంటున్నాడు.. దండాలయ్యా..ఉండ్రాలయ్యా..దయ ఉంచయ్యా దేవా..అంటూ వినాయక చవితిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో బుధవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాల్లో గజకర్ణుడు కొలువుదీరాడు.. వక్రతుండుడు బహు రూపాల్లో దర్శనమిస్తున్నాడు..ఎటు చూసినా..కోలాహలమే..గౌరీ నందనుడి నామస్మరణతో వాడవాడలూ హోరేత్తిపోతున్నాయి..విఘ్నాలు తొలగించి..కష్టాల నుంచి తమను గట్టెక్కించాలంటూ ఆ విఘ్నాధిపతిని కోరుకుంటూ వేడుకలను అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు..పల్లె ప్రాంతాలు వినాయక పందిళ్లతో కళ కళలాడాయి.. పోటీలు పడి మరీ భారీ విగ్రహాలను వీధుల్లో ఏర్పాటు చేసి పూజలు చేసారు..ఒకవైపు భక్తి పారవశ్యం..ఇంకొక వైపు వినాయక భక్తుల్లో హర్షం..ఈ రెండింటి మధ్య గణనాధుడు మూషిక వాహనంపై ప్రతిష్టింపబడ్డాడు.. తాము చేసే ప్రతి శుభకార్యాలకు ఏలాంటి విఘ్నాలు కలుగరాదని, అంతా మంచి జరగాలని భక్తులు వేడుకున్నారు.."గణపతి బొప్ప మోరియా" అంటూ అత్యంత భక్తి శ్రద్దలతో భజనలు చేసారు. ఈ సందర్భంగా ఆయా యువక మండలి సభ్యులు ఊరంతా వేడుకలు చేసుకున్నారు..కోసిగిలోని వినాయక ప్రతిష్ట వేడుకలకు పలు పార్టీల నాయకులు హాజరై పూజలు నిర్వహించారు. కొన్ని మూడు రోజులు, మరి కొన్ని ఐదు రోజులుకొలువుండి ఆపై నిమజ్జనం జరుగుతుందని వినాయక మండలి నిర్వహకులు తెలిపారు..ముఖ్యంగా నిమజ్జనం దాకా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.,



**నిమజ్జనానికి సిద్ధం:**

గత మూడు రోజుల పాటు కొలువై భక్తులతో పూజలు అందుకున్న గణనాధుడిని మూడో రోజున నిమజ్జనం చేసేందుకు భక్తులు సిద్ధమయ్యారు..దీంతో పలు చోట్ల వినాయక నిమజ్జన ఏర్పాట్లుకు హడావుడి ఏర్పడింది.. అంతకు ముందుగా పలు చోట్ల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా పలు చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు మహిళలకు ముగ్గుల పోటీలు, తాడు ఆటలను, ఏర్పాటు చేసి గెలుపొందిన స్త్రీలకువినాయక మండలి తరుపున బహుమతులను అందజేసారు..నిమజ్జనానికి సిద్దం చేసి తరలించేందుకు సన్నాహాలు చేసారు..

# పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్..**





**కర్నూలు కార్పొరేషన్ ఆగస్టు 28. ప్రభాత వార్త :**

కర్నూలు నగరంలోని పలు కాలనీలలో అభివృద్ధి నోచుకోని పార్కులను పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి, పార్కుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.సి. క్యాంప్ ఈఎల్ఎస్ఆర్ ట్యాంక్ పార్క్, మద్దూరు నగర్ పార్క్, బిర్లా కాంపౌండ్ పార్క్, వీనస్ కాలనీ పార్క్2 (ఖేలో ఇండియా), ప్రేం నగర్ పార్క్, ఆయుష్మాన్ హాస్పిటల్ ప్రాంగణం, మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ పార్క్, ఎల్ఐసి కాలనీ పార్క్‌లను కమిషనర్ అధికారులు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని. నగరపాలక సాధారణ నిధులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్, పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్‌షిప్ నిధులతో ఆరు పార్కుల అభివృద్ధి చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ఎన్‌క్యాప్ నిధులతో డివైడర్లపై పచ్చదనం పెంపు పనులు చేపట్టినట్లుపేర్కొన్నారు. పౌరులు విహరించడానికి, పిల్లలు ఆడుకోవడానికి అనువుగా పార్కులను అభివృద్ధి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పార్కుల్లో పచ్చదనం పెంపు, కూర్చునే సదుపాయాలు, లైటింగ్, శుభ్రత వంటి అంశాలపై అధికారులు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా"ఖేలో ఇండియా" ప్రతిపాదనల కింద వచ్చే పార్కులు, స్టేడియంలను త్వరితగతిన అభివృద్ధి చేయాలని కమిషనర్ ఆదేశించారు. పార్కులు, స్టేడియంల అభివృద్ధి ద్వారా కర్నూలు నగరం మరింత అందంగా, పచ్చదనంతో, ఆరోగ్యకరమైన వాతావరణం కలిగిన నగరంగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎస్.ఇ. శేషసాయి, ఎం.ఈ. మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏ.డి. విజయలక్ష్మి, డి.ఇ.ఈ. గంగాధర్, క్రిష్ణలత, గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఏ.ఈ. భాను తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లార్తి దర్గాల ఉరుసు ఉత్సవాల పోస్టర్ విడుదల




**హోళగుంద, ఆగస్టు 28 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన హజరత్ షేక్షావలి, షాషా వలి దర్గాల 363 వ ఉరుసు ఉత్సవాల పోస్టర్లను మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతులు మీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా బుధవారం దర్గా నిర్వాహకులు షాపిర్ ఖాన్, టిడిపి సీనియర్ నాయకులు ఈడిగ గోవిందు గౌడ్, రాజేంద్ర, టిడిపి మండల కన్వీనర్ వీరన్న గౌడ్, సిబిఎన్ ఆర్మీ మోయిన్ , బంధప్ప, నాగప్ప తదితరులు నంద్యాల లో మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి పోస్టర్లను విడుదల చేశారు.ఉరుసు ఉత్సవాలకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలు సెప్టెంబర్ నెల 18 న గంధముతో మొదలై సెప్టెంబర్ 19 న ఉరుసు,20 న జియారత్ కార్యక్రమాలతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.

# నాటు తుపాకీతో అటవీశాఖకు పట్టుబడిన.. వేటగాడు రిమాండ్‌కు తరలింపు

**: మరో 8మంది వేటగాళ్ల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు**

**: వన్యప్రానులలను వేటాడిన, చంపిన జైలు శిక్ష తప్పదు**

**: ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో అప్రమతమైన అటవీశాఖ అధికారులు**

**: ఆత్మకూరు ఇంచార్జీ డిప్యూటి డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ రావుఫ్**





**ఆత్మకూరు,ఆగష్టు28,ప్రభాతవార్త:**

నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో బైర్లూటి రేంజ్‌లో గత మూడు రోజుల క్రితం పెద్దఅనంతాపురం సెక్షన్ బీట్ పరిధిలో సిద్దాపురం గ్రామానికి చెందిన కొందరు వేటగాళ్లు నాటు తుపాకులతో అడవిలోకి వెళ్లారనే సమాచారం అటవీశాఖ అధికారులకు రావడంతో వెంటనే సిబ్బంది అప్రమత్తమై నాటు తుపాకీతో సహా వేటగాని ఆదుపులోకి తీసుకోని విచారణ చేపట్టి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఆత్మకూరు వన్యప్రాణి విభాగం ఇంచార్జీ డిప్యూటి డైరెక్టర్ (ఐఎఫ్ఎస్) మహ్మద్ అబ్దుల్ రావుఫ్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు అధికారుల అనుమతులు లేకుండా అడవిలోకి ప్రవేశించి వన్యప్రానులను, వేటాడిన చంపిన జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. పెద్దపులి సంరక్షణ చేయడం అందరు బాధ్యతగా వ్యవహరించాలని వివరించారు. సిద్దాపురం గ్రామానికి చెందిన పీట్ల కమల్ అనే వేటగాని రిమాండ్‌కు తరించామని తెలిపారు. వీరితో పాటు మరో 8మంది వేటగాళ్ల కోసం అటవీశాఖ సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిందని తెలిపారు. గ్రామాలలో ఏవైన వన్యప్రానులు కనిపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకోని వచ్చే విదంగా ప్రజలు తెలిపాలన్నారు. వన్యప్రానుల సంరక్షణ కోసం అటవీశాఖ అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసే విదంగా అటవీశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు అటవీలోకి ప్రవేశించే వేటగాళ్ల వివరాలను సమాచారం అందిస్తే వారి పేరులను గోప్యంగా ఉంచి వేటగాళ్లకు తగిన శిక్ష వేసే విదంగా చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు ఇంచార్జీ డిపూ్యటి డైరెక్టర్ పత్రిక ముఖంగా తెలియజేశారు.

# ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతి..

**ప్యాపిలి ఆగస్టు 28ప్రభాతవార్త:**



మండలంలోని గుడిపాడు గ్రామంలోని బుడ్డల మిషన్ ట్రాక్టర్ లో గురువారం తీసుకుని పొలానికి వెళుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి కింద పడిన ప్రమాదంలోబుడ్డల మిషన్ పై ఉన్న మహిళలు కింద పడి తీవ్రంగా గాయపడి కర్నూల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ కళావతి(32) అనే మహిళ మృతి చెందినట్లు ఎస్సై మధుసూదన్ తెలిపారు. మరో మహిళకు రెండు కాళ్లు విరిగిపోయాయని, నలుగురు స్వల్పంగా గాయపడినట్లు పేర్కొన్నారు. భాదితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదన్ తెలిపారు...

# ఉత్కంఠగా సాగిన పెండికంటి నగర్ లడ్డు వేలం పాట



**బనగానపల్లె, ఆగష్టు 27, ప్రభాతవార్తః**

వినాయకచవితి పండుగ సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని పెండికంటే నగర్‌లో ఏర్పాటుచేసిన మండపంలో కొలువైన గణేష్ లడ్డు ప్రసాదం ఈసారి రికార్డుస్థాయిలో ధర పలికింది. వేలంపాటలో కాలనీ వాసి కాంట్రాక్టర్ గాలి సుదర్శన్‌రెడ్డి వరుసగా రెండోసారి లడ్డు వేలం పాటలో పోటీపడి వేలంపాడి స్వామివారి లడ్డు ప్రసాదం రూ.6.10లక్షలకు దక్కించుకున్నారు. గత ఏడాది కూడ ఆయన రూ.3 లక్షలకు స్వామివారి లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు. ఈ ఏడాది కూడ బుధవారం రాత్రి ఉత్కంఠగా జరిగిన వేలం పాటలో గత ఏడాది కంటే రూ.3.10 లక్షలకు వేలం పాట పాడి రూ.6.10 లక్షలకు లడ్డు దక్కించుకున్నారు. సుమారు గంట సేపు ఉత్కంఠగా సాగిన ఈవేలం పాటలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ దోనపాటి యాగంటిరెడ్డి, యాగంటి పల్లె వైసీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, నందిపైపుల రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి ఆచారి, లాయర్ బాబులు పాల్గొని వేలం పాట అనంతరం లడ్డును గాలి సుదర్శన్‌రెడ్డికి అందజేశారు.

# యస్ సి మరియు యస్ టి చట్టం పై అవగాహన సదస్సు.



**కర్నూలు ఆగస్టు 28 :ప్రభాతవార్త ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి సూచనల మేరకు ఐఐటీ డీఎం రిజిస్టర్ రాజ్ కుమార్ మాంజ్హివాల్ ఆధ్వర్యంలో కర్నూలు సిబిఐ జిల్లా జడ్జి శోభా రాణి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి .లీలా వెంకట శేషాద్రి, తాండ్రపాడు నందు గల ఐఐటీ డీఎం నందు నూతన విద్యార్థుల కు చట్టాలపై అవగాహన కల్పించారు. శోభా రాణి జడ్జి మాట్లడుతూ లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం మరియు మాదక ద్రవ్యాల నిరోధక చట్టం పై అవగాహన కల్పించారు. అనంతరం లీలా వెంకట శేషాద్రి జడ్జి మాట్టాడుతూ పి.సి.ఆర్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, ర్యాగింగ్ చట్టం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కాలేజీ డీన్ సత్తిబాబు మరియు ప్రొఫెసర్ లు విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణంలో భక్తిశ్రద్దలతో.. వినాయక చవితి పండుగ వేడుకలు

**: నైవేద్య.. ప్రసాదాలతో వివిద అలంకరణలో భక్తులకు దర్శనం**



**ఆత్మకూరు,ఆగష్టు28,ప్రభాతవార్త:**

వినాయక చవితిపండుగను భక్తిశ్రద్దలతో పురష్కరించుకునేందుకు పట్టణంలో వివిద అలంకరణలో భక్తులకు దర్శన బాగ్యం కల్పించిన గణనాధుడికి పిల్ల పాపలతో కలసి నైవేద్యం, ప్రసాదాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిశాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో గాంధీపార్కు, కిషన్‌సింగ్ వీది, గొల్లపేట, వడ్లపేట, అంభభవాని, తోటగేరి, కప్పలకుంట, శ్రీరామ్‌నగర్, వెంగళరెడ్డి నగర్, ఏకలవ్యనగర్, సాయిబాబనగర్‌తో పాటు పలు ప్రాంతాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్బంగా పాడి పంటు, సంవృద్దిగా పండి అధిక వర్షాలతో రైతులు, ప్రజలు సురక్షితంగా ఉండాలని ఆ గణనాధుడికి విశేష పూజలు భక్తాదులు అందించారు. ప్రతి సంవత్సరం ఆగష్టు నెల వచ్చిందంటే గణనాధుడి ఉత్సవాలను పెద్దఎత్తున్న నిర్వహించేందుకు గత నెల రోజుల నుంచి భక్తులు ముందుకు వెళ్తున్నారు.

# వాడ .. వాడలా కొలువుదీరిన.. గణనాధులు



**కోడుమూరు,ఆగష్టు 28, ప్రభాతవార్త :**

శ్రీ వినాయక చవితి ఉత్సవాలు కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడ వాడలా శ్రీ గణనాధులను ఆయా వినాయక భక్త మండలి కమిటీ నిర్వాహకులు మండపాలల్లో ప్రతిష్టించారు. ఏటా ఈ పండుకగకు పెరుగుతున్న ఆదరణలు ఈ ఏడు కూడా ఏ మాత్రం తగ్గకుండా పోటా పోటీగా శ్రీ వినాయక మండపాలను ఎంతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడంతో పాటు అందమైన విద్యుత్ ద్వీపాలతో అలంకిరించారు. మూడు రోజుల పాటు సాగుతున్న వినాయక పండుగ ఉత్సవాలకు భక్తులు పోటెత్తారు. ఆయా మండపాలల్లో కొలువైన శ్రీ గణనాధులను దర్శించుకునేందుకు భారీగా మహిళలు తరలొచ్చి శ్రీ వినాయకునికి భక్తి శ్రద్దలతో పూజలు గావించుకున్నారు. మండపాలకు వచ్చే భక్తులకు కమిటీల నిర్వాహకులు తీర్ధ ప్రసాదాలను అందించారు. స్థానిక మాల కాలనీల్లో శ్రీ వినాయక ఉత్సవాలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కాలనీ వాసులైన మాల మునుస్వామి ఉత్సవాలకు వచ్చే భక్తులకు తీర్ధ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణలు కూడా చేయించారు. అదే విధంగా రాత్రి సమయంలో కమిటీల నిర్వాహుకులు శ్రీ వినాయక భక్తి గీతాలను అలరిస్తూ భక్తులను ఎంతో ఆకట్టుకున్నారు.

**నేడు నిమజ్జనం :** మూడు రోజులు పాటు సాగిన శ్రీ గణేష్ ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలల్లో భాగంగా శుక్రవారం నిర్వహించే నిమజ్జన కార యక్రమాలను వైభవంగా నిర్వహించేందుకు ఆయా వినాయక భక్త మండలి వారు అన్ని సర్వం సిద్దం చేసుకుంటున్నారు. ఇక్కడ కొలువైన శ్రీ గణనాధులను పట్టణ శివారులో ఏర్పాటు చేసిన వినాయక ఘాట్ దగ్గర నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కోడుమూరు పోలీసులు గట్టి బందో బస్తును ఏర్పాటు చేస్తున్నారు.

# వాడ వాడలా కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు

- స్వామివార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే



**నందికొట్కూరు,ఆగష్టు 28,ప్రభాతవార్త:**

వినాయక చతుర్ధసి సంధర్భంగా పట్టణంలో గ్రామాలలో వాడ వాడలా బొజ్జ గణపయ్యలు కొలువుదీరారు.పట్టణంలోని కోటవీధిలో విఘ్నేష్‌యూత్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా న్యూస్ పేపర్లతో తయారు చేసిన గణనాదుడి పలువురిని అకట్టుకుంది. గురువారం విద్యానగర్,హౌసింగ్‌బోర్డు, సుబ్బారావు పేటలో కలువుదీరిని వినాయకులకు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సధర్భంగా ఆయన మాట్లాడుతు వినాయక ఉత్సవాలను అందరు భక్తిశ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కులమతాలకు అతీతంగా వేడుకలలో పాల్గొంటారు కావున ఎలాంటి సంఘటనలకు చోటు ఇవ్వకుండా వేడుకలను జరుపుకోవాలని, అలాగే ఆదివారం జరిగే నిమజ్జన సమయంలో వినాయ మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని, వీలు అయినంతలో సాయంత్రంలోపు పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. పట్టణంలో దాదాపు 65 విగ్రహాలు ఏర్పాటు అయ్యాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# జనసేన లక్ష్మన్నను పరమార్శించిన బిజెపి ఇంచార్జీ విష్ణువర్ధన్..

- అనారోగ్యంతో బాధపడుతున్న జనసేన లక్ష్మన్న..

**కోసిగి, ఆగస్టు 28, ప్రభాతవార్త :**



మంత్రాలయం నియోజకవర్గం జనసేన ఇంచార్జీ బోయ లక్ష్మన్న అనారోగ్యం బాధపడుతున్న విషయం తెలుసుకున్న నియోజకవర్గ బిజేపి ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డి లక్ష్మన్నను పరమార్శించారు.. గత కొంత కాలంగా కామెర్లతో బాధపడుతున్న లక్ష్మన్న త్వరగా కోలుకోవాలని రాఘవేంద్ర స్వామిని కోరుతూ లక్ష్మన్న స్వగృహంకు వెళ్లి యోగా క్షేమాలు తెలుసుకుని కోలుకోవాలని విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు.. కర్నూలులోని ఓ ప్రవేట్ వైద్యశాలలో కొంత కాలంగా చికిత్స పొందుతూ గురువారం మంత్రాలయం రావడం జరిగింది..ఈ విషయాన్ని తెలుసుకున్న బిజేపి మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డి లక్ష్మన్న ఇంటికి వెళ్లి పరమార్శించారు..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో భాగమైన జనసేన పార్టీ నాయకుడు లక్ష్మన్న త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు..

# శ్రీశైలం జలాశయం కు పెరిగిన వరదనీటి ప్రవాహం.



**శ్రీశైలం ప్రాజెక్టుఆగస్టు 28,ప్రభాతవార్త :**

శ్రీశైలం రిజర్వాయర్కు ఎగువ పరివాహక ప్రాంతాల నుండి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఈ క్రమంలోని శ్రీశైల జలాశయం 9 గేట్లను ఒక్కొక్కటి పది అడుగుల ఎత్తు మేరకు తెరిచి 2,23,119 క్యూసెక్కుల నీరు స్పిల్ వే ద్వారా విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం డ్యాం నీటిమట్టం గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి 882.00 అడుగులుగా ఉండగా నీటి నిల్వ సామర్థం 198.812 0 టి.ఎం.సిలుగా నమోదయింది. శ్రీశైలం గుడికట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి అనంతరం 30,305 క్యూసెక్కు లు ,ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో 35,315 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలంకు ఎగువన ఉన్న జూరాల స్పిల్ వే ద్వారా 1,48,323 క్యూసెక్కుల నీరు,విద్యుత్ ఉత్పత్తి ద్వారా 35,061 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 11,238 క్యూసెక్కుల నీరు మొత్తం 1,94,622 క్యూసెక్కుల నీరు డ్యాంకు వచ్చి చేరుతుంది. శ్రీశైలం రిజర్వాయర్ కు వచ్చి చేరుతున్న వరద నీటి ప్రవాహాన్ని జలాశయం ఇంజనీర్లు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ క్రస్ట్ గేట్ల సంఖ్య పెంచడం జరుగుతుంది. వరద నీటి ప్రభావంతో శ్రీశైలం జలాశయం జలకలను సంతరించుకుంది. ఈ నేపథ్యంలో జలాశయం వద్ద యాత్రికుల సందడి నెలకొంది.

# సబ్ జైలును సంధర్శించిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు, ఆగష్టు 28,ప్రభాతవార్త:**

పట్టణంలోని ఉపగారాన్ని(సబ్‌జైల్)నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య గురువారం సంధర్శించారు. ఈ సంధర్భంగా ఆయన సబ్ జైల్ సూపరిండెంట్ రఘునాథ్‌రెడ్డిని సబ్‌జైల్ లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముద్దాయిలు ఎంత మంది ఉన్నారు. వారికి సౌకర్యాలు, భోజన వసతులు ఎలా ఉన్నాయి ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# భళా బసవా.. భళా..!

**మంత్రాలయం, ఆగష్టు28, ప్రభాతవార్త;**

మంత్రాలయం మండలంలోని సుంకేశ్వరి గ్రామంలో చాకలి దేవేంద్రకు చెందిన ఒకవృషభం (ఎద్దు)ను ఎమ్మిగనూరు మండలం వెంకటగిరి గ్రామ వాస్తవ్యులకు అక్షరాల ఐదు లక్షల రూపాయలకు విక్రయించారు. ఇంతకు ముందు ఈ ఎద్దులు రాతిదూలం లాగడంలో బహుమతి కైవశం చేసుకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ భీమారెడ్డి ఆ వృషభానికి పూలమాలలు వేసి, యజమాని దేవేంద్రను అభినందించారు.



# ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్

- రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా

**ఆదోనిలీగల్, ఆగస్టు28, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఇందిరానగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, వైద్యులు సక్రమంగా వైద్య పరీక్షలు చేస్తున్నారా, సమయవేళలకు వస్తున్ననరా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా రోగుల పట్ల వివక్షత చూపినా, నిర్లక్ష్యం చేసినా అలాంటి వైద్యులు, వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ సుధాకర్, డాక్టర్ పద్మకుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.